రన్‌వే ఎక్స్‌టెన్షన్

ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- కలెక్టర్ పి.రంజిత్ బాషా
- ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ సమావేశం

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో రన్ వే ఎక్స్‌టెన్షన్‌కు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎయిర్‌పోర్టు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్ డెవలప్మెంట్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, ఎయిర్పోర్ట్‌లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల గురించి ఎయిర్‌పోర్టు డైరెక్టర్‌ను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఎయిర్‌పోర్టు నుండి ఏ ప్రదేశాలకు సర్వీసులు అందిస్తున్నారు. ఏ ఏ రోజులలో ఉన్నాయనే విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎయిర్పోర్టులో రన్ వే ఎక్స్‌టెన్షన్‌కు కావాల్సిన నిధులు తదితర వివరాలతో పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎయిర్పోర్ట్ డైరెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. విమానాలు రాత్రి సమయంలో ల్యాండ్ అయ్యేందుకు రన్ వేలో కల్పించాల్సిన సౌకర్యాలు వాటికి కావాల్సిన నిధుల వివరాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం న్యూ కనెక్టివిటీ ప్రపోజల్ వివరాల గురించి ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్‌ను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.సమావేశంలో డిఆర్‌ఒ మధుసూదన్ రావు, కర్నూలు ఆర్‌డిఒ శేషిరెడ్డి, డిపిఒ నాగరాజు నాయుడు, ఓర్వకల్లు తహశీల్దార్ నటరాజ్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీని సత్వరమే పరిష్కరించాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ప్రతి అర్జీని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా స్థాయి అధికారులను, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రం ద్వారా వచ్చిన అర్జీలను అన్నింటినీ సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వచ్చిన అర్జీలను కూడా సకాలంలో బియాండ్ ఎస్ఎల్ఎలోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా వెంటనే పరిష్కరించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్ లను ఆదేశించారు. ప్రతి రోజూ ఈ అంశంపై సమీక్షించుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్‌ఒ మధుసూదన్ రావు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూలో అవినీతి తిమింగలం

- పదేళ్లుగా ఒకే మండలంలో - కోట్లకు పగడలెత్తిన వైనం - కల్లూరు మండంలో ఓ విఆర్ఓ భాగోతం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సాధారణ తలారి స్థాయి నుంచి విఆర్ఓ అయిన ఆయన కోట్లకు పడగలెత్తాడు. ఆయనకు ఏ పని కావాలన్నా చేయి తడపాల్సిందే. ఇలా ఆయన కోట్లు సంపాదించాడు. జిల్లా కేంద్రంలో రూ.3 కోట్లు విలువైన ఇళ్లు కట్టుకుంటున్నాడు. ఇదీ కల్లూరు మండలంలోని ఓ విఆర్ఓ భాగోతం...

కర్నూలు జిల్లా కల్లూరు మండలానికి చెందిన ఓ విఆర్ఓ కోట్లకు పడగలెత్తాడు. తలారిగా ఉంటూ 2008లో విఆర్ఓగా పదోన్నతి పొందాడు. వారిది సాధారణ పేద కుటుంబం. విఆర్ఓగా ఉద్యోగంలోకి చేరినప్పటి నుండి అవినీతికి పాల్పడుతూ అనతి కాలంలోనే కోట్లకు పడగలెత్తాడు. ప్రస్తుతం కారు ఉపయోగిస్తూ నెలకు రూ.15వేలు ఇస్తూ ఓ డ్రైవర్‌ను కూడా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. తొలుత కర్నూలు మండలంలో విఆర్ఓగా పనిచేస్తూ ఆ తరువాత కల్లూరు మండల విఆర్ఓగా బదిలీ అయ్యాడు. కర్నూలు మండలంలో విధులు నిర్వహిస్తున్నప్పుడు ఆయన సొంత గ్రామంలో రూ.కోటి విలువ చేసే రెండంతస్తుల భవనాన్ని నిర్మించుకున్నాడు. తరువాత కల్లూరు మండలానికి బదిలీ అయి పదేళ్లుగా అదే మండలంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ మండలంలో మాజీ ఎమ్మెల్యే అండతో కోట్లల్లో అక్రమ ఆస్తులు పోగు చేసుకున్నాడు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ కాలనీలో 11 సెంట్ల స్థలాన్ని కొన్ని మూడు అంతస్థుల భవనం నిర్మిస్తున్నాడు. దానికి విలువ దాదాపు రూ.3 కోట్లు ఉంటుందని అంచనా. దాదాపు 300 పట్టాల మార్పిడి ఆయన చేతుల మీదుగా జరిగింది. ఈ పట్టాలకు ఒక్కొక్క లబ్ధిదారుని నుండి రూ.20వేల చొప్పున వసూలు చేసి రూ.60 లక్షల వరకూ ఆర్జించినట్లు సమాచారం. 11 ఎకరాల భూమిని ఒక కార్పొరేటర్, మాజీ ఎమ్మెల్యే అనుచరులకు ఆన్‌లైన్ చేయించినందుకు రూ.25 లక్షలు తీసుకున్నట్లు తెలుస్తోంది. వీకర్ సెక్షన్ కాలనీలో రెండు ట్యాంకుల ఒక వ్యక్తికి కొత్త స్థలాన్ని చూపించి పట్టా ఇచ్చినందు రూ.50వేలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రాజీవ్ గృహకల్ప వెనుకాల ఒక ఎకార కాల్వ పొరంపోగు భూమిని ఒక వ్యక్తి పేర ఆన్‌లైన్ చేసి పాస్‌బుక్ ఇచ్చినందుకు ఆ వ్యక్తి నుండి రూ.10 లక్షలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మరో చోట ఒక వ్యక్తికి ప్రభుత్వ భూమిని ఆన్‌లైన్ చేయించి ఇస్తానని రూ.5లక్షలు తీసుకున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. మరో చోట వంద అడుగుల రస్తాలో ఇట్టి కట్టిన వ్యక్తి నుంచి రూ.10 లక్షలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. వాగు పొరంపోగులో రెండు ఎకరాల భూమిని ఒక కార్పొరేటర్‌కు ఆన్‌లైన్ చేయించి పుస్తకాలు ఇచ్చినందుకు విఆర్‌ఓ 9 సెంట స్థలాన్ని అక్కడే తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఓ గ్రామంలో ఎస్సీలకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాలు పది మంది ఇతర గ్రామస్తులకు పట్టాలు ఇచ్చి వారి నుండి రూ.6 లక్షలు తీసుకున్నట్లు సమాచారం. ఓ చోట పాత మరుగుదొడ్డి కూల్చివేసి ఆ స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే అనుచరులకు పట్టాలు ఇచ్చినందు రూ.3 లక్షలు లంచం తీసుకున్నట్లు తెలుస్తోంది. వక్కెర వాగు పక్కన ఎమ్మెల్యే బంధువుకు రెండు ఎకరాలు ఆన్‌లైన్, పాస్‌బుక్ చేయించి ఇచ్చినందుకు భారీ మొత్తంలో డబ్బులు ముట్టినట్లు సమాచారం. హెచ్‌డిపి కాలనీలో బినామీ పేర్ల మీద మూడు ప్లాట్లు తీసుకుని రూ.15 లక్షలకు అమ్ముకున్నట్లు తెలుస్తోంది. పెద్దపాడు గ్రామ సమీపంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి నగర్‌లో పట్టాలను బదిలీ చేయడం కోసం ఒక్కో లబ్ధిదారుడి నుండి రూ.20 వేల చొప్పున తీసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాదులో నివాసం ఉన్న వారికి స్థానికంగా నివాసం ఉన్నట్లు సృష్టించి ఫ్యామిలి మెంబర్ సర్టిఫికెట్లు, బర్త్ సర్టిఫికెట్లు ఇచ్చినందుకు ఒక్కొక్కరి నుండి రూ.50 వేలు చొప్పున అనేక మంది నుండి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలా ప్రతి పనికీ డబ్బులు వసూలు చేస్తూ కోట్లు పెట్టి ఇప్పుడు కడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కర్నూలు డాక్టర్స్ కాలనీలో విఆర్ఓ నిర్మిస్తున్న ఇల్లు

పది రోజులైనా వదలని జబ్బులు

- పిపిఎస్ఎస్ నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

దగ్గు, జలుబు, జ్వరం తలనొప్పి, ఒళ్ళు నొప్పులతో ఇబ్బంది పడుతున్న నగర ప్రజలు పది రోజులైనా రోగాలు వదలడం లేదని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పెరిగినేని పుల్లారెడ్డి చెప్పారు. సోమవారం కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో ప్రజల సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమంలో జబ్బులకు పరిష్కారాన్ని కనుగొనాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల జబ్బులు రావడానికి కలుషితమైన తాగునీరా ? కాలుష్యమా? వైద్య రంగ నిపుణులతో పరిశోధనలు జరిపించాలన్నారు. శిథిలమైన తాగునీటి పైపులైన్ల వాల్ ఫిట్స్ ఫోటోలను కమిషనర్ కు పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం చూపించింది. కర్నూలు నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా దగ్గు ,జలుబు, జ్వరం విపరీతమైన తలనొప్పి, ఒళ్ళు, నొప్పులతో అనేకమంది ఇబ్బంది పడుతున్నారని, వెంటనే తగిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. వెంటనే కమిషనర్ స్పందిస్తూ ఈ జబ్బులకు ఏం పేరు పెడదాం అంటూ ప్రతినిధి బృందాన్ని సలహా అడిగారు. వైద్య రంగ నిపుణుల సలహా తీసుకుంటే బాగుంటుందని ప్రతినిధి బందం కోరింది. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఎ. వెంకటేశ్వర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి టి. మద్దిలేటి, నివాస ప్రాంతాల అభివృద్ధి కమిటీ ప్రతినిధి కె.అనిల్ తో కూడిన ప్రతినిధి బందం సభ్యులు మాట్లాడుతూ వివిధ రకాల జబ్బుల పై వార్డు సచివాలయ సిబ్బందితో సర్వే చేయించాలని కోరారు. మునుపెన్నడూ లేని విధంగా 10-15 రోజులు పాటు ప్రజలు జబ్బులకు గురి కావడానికి కలుషితమైన తాగునీరా? లేక కాలుష్యమా? పరీక్షలు జరపాలని కోరారు. వైద్యరంగనిపుణులతో ఈ జబ్బుల పై పరిశోధన చేస్తే బాగుంటుందన్నారు. నగరంలో పందులు పొర్లాడే స్థలం పక్కన వాల్ ఫిట్స్ ఉన్నాయని, అనేక వాల్ ఫిట్స్ శిథిలమయ్యాయని వాటి ఫోటోలను ఫ్లెక్సీపై ముద్రించి నిరసన తెలిపి నగరపాలక సంస్థ కార్యాలయం గేటుకు కట్టినా ఇంజనీరింగ్ సెక్షన్ స్పందించలేదని కమిషనర్ దృష్టికి తెచ్చారు. శిథిలమైన వాల్ ఫిట్స్ వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. గత ఐదేళ్ల నుండి అనుభవం కలిగిన సిబ్బంది పదవి విరమణ చేశారని, వారి స్థానంలో కొత్త వారిని నియమించలేదన్నారు. 1,20,000 మందికి నివసించే ప్రాంతానికి ఒకే ఒక్క ట్యాప్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం నీటి సరఫరాకు సిబ్బందిని నియమించాలని కోరారు. క్రమం తప్పకుండా మురుగు కాలువలను శుభ్రం చేయించాలన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అసైన్‌మెంట్ భూమి పొందిన వారి పేరు

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- ఎపి రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కల్లూరు, ఓర్వకల్ మండలాల్లో అసైన్మెంట్ కమిటీ ద్వారా భూములు పొందిన పేదల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డ మౌర్యకు వినతి పత్రం ఇచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న, హరిబాబు బాధిత రైతులు పాల్గొన్నారు. జి. రామకృష్ణ మాట్లాడుతూ నన్నూరు గ్రామంలో దాదాపు 70 సంవత్సరాల క్రితం పేదలు భూములను సాగు చేసుకోగా ప్రభుత్వం అధికారులు వారికి ప్రభుత్వ భూమిని పట్టా పాసు పుస్తకాలు మంజూరు చేశారని వారు అప్పటినుండి సాగులో ఉంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఆ భూములు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదన్నారు. దీనివల్ల ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు బ్యాంకు రుణాలు వర్తించడం లేదన్నారు. గత రెండు మూడు సంవత్సరాలుగా రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా కింది స్థాయి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పలుకుబడి కలిగిన వారికి వారు ప్రభుత్వ భూములను అనుభవించే హక్కు లేనప్పటికీ ప్రభుత్వ భూములు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారని విమర్శించారు. నన్నూరు గ్రామ దళిత లక్ష్మీదేవి, శంకరమ్మలకు సర్వే నంబరు 1292 లో సాగు చేస్తుండగా 1273లో సాగు చేస్తున్నట్లు పట్టాలి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గత పాలకులు ఒకటే ఇంటిలో 18 మందికి భూమి పట్టాలు ఇచ్చారంటే పరిపాలన ఏ రకంగా సాగిందో ఊహించవచ్చన్నారు. వాస్తవ సాగుదారులు పేదలుగా ఉండి వారికి మాత్రం సరైన న్యాయం జరగక ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. బనగానపల్లె ఇతర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి గద్ద లాగా వాలి భూములు ఆక్రమిస్తున్న పరిస్థితి ఉన్నది తెలిపారు. కల్లూరు మండలం దుపాడు గ్రామంలో అట్టడుగు పేద మహిళలు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వం భూములను సాగు చేస్తున్నారని వారు గతంలో అనేకసార్లు అర్జీలు పెట్టుకున్నా ఏమాత్రం స్పందించి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా జాయింట్ కలెక్టర్ గారు జోక్యం చేసుకొని పేదలు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములను విచారణ జరిపి ఆ భూములను పేదలకు ఇవ్వాలన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్పందిస్తూ ఆన్‌లైన్‌లో లేని భూములను రీ సర్వే సందర్భంగా వాటిని సరిచేసి నమోదు చేస్తామని, అదే విధంగా కల్లూరు మండలం దుపాడు గ్రామంలో సాగు చేస్తున్న పేదలకు డి పట్టా ఇచ్చేదానికి అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. శివకుమార్, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

బాధితుల వినతులు స్వీకరిస్తున్న ఎస్‌పి జి.కృష్ణ కాంత్

సమస్యలను త్వరగా పరిష్కరించండి : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన ఫిర్యాదులపై పోలీసు అధికారులు వేగంగా స్పందించి పరిష్కరించాలని కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ అన్నారు. సోమవారం ఆయన కర్నూలు ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్‌పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 75 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఎస్‌పి జె. బాబు ప్రసాద్ , లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు , సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ సంక్షేమ హాస్టల్‌లో పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులు భర్తీ చేయాలని కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ బృందం వినతిపత్రం అందజేసింది. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాపితంగా వున్న ఎస్సీ, బిసి సంక్షేమ హాస్టల్ లో 11నెలలుగా మెస్‌బిల్లులు రాకపోవడంతో విద్యార్థులకు హాస్టల్ వార్డెన్లు మెనుప్రకారం అందించలేకపోతున్నారన్నారు. ప్రీమెట్రిక్ హాస్టల్లో వున్న విద్యార్థులకు 4నెలలుగా కాస్మోటిక్ ఛార్జీలు రాకపోవడంతో విద్యార్థులు రోజువారిగా వినియోగించే వస్తువులు కొనడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అరకొర వసతులతో కూడిన ప్రయివేట్ భవనాలలో తలదాచుకుంటున్నారన్నారు. వీటిలో సరైన గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నానపు గదులు, తాగునీరులేక నరకయాతన పడుతున్నారు. ప్రభుత్వ భవనాల్లో కూడ కొన్ని వసతి గహాలు (కర్నూలు, ఎమ్మిగనూరు, కోడుమూరు, గూడూరు) శిథిలావస్థకు చేరుకున్నాయని, విద్యార్థుల ఆరోగ్యాలను దష్టిలో పెట్టుకొని అన్ని వసతులతో కూడిన నూతన భవనములు నిర్మించాలన్నారు.

చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించాలి

డిఎంహెచ్‌ఒ డాక్టర్ ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

చిన్నపిల్లలలో పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించి వైద్యం అందిస్తే మంచి ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై.ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం కర్నూలు మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకు, స్టాఫ్ నర్స్ లకు ,మహిళా ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పుట్టుకతో వచ్చిన లోపాలను సకాలంలో గుర్తించలేకపోతే పిల్లలు జీవితాంతం వైకల్యాలను ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. గుర్తించి నయం చేస్తే చిన్నారులకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలుగుతామని తెలిపారు. చిన్నతనంలో వచ్చే వినికిడి రూపంతో పిల్లలు మూగవారిగా ఉండిపోతారని అన్నారు. ఇలాంటి వారిని సకాలంలో వైద్య సహాయం అందిస్తే మాట్లాడగలుగుతారని తెలిపారు. కంటి శుక్లాలు. చిన్నతనంలో వచ్చే పక్షవాతం తదితర సమస్యలను నయం చేసే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు చిన్నపాటి లోపాలను గుర్తించి అవసరమైన వైద్యం అందించడానికి అనుసరించాల్సిన విధానం తెలియక జాప్యం చేస్తుంటారని తెలిపారు. రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం అధికారిని హేమలత మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ,ఆదోని ఏరియా ఆసుపత్రిలో సత్వర చికిత్స కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. అవసరమైతే శస్త్ర చికిత్సలు స్థానికంగా లేదా ఇతర ఆసుపత్రులకు పంపించి వైద్యం చేస్తారని అన్నారు. ఈ కేంద్రంలో నిపుణులైన వైద్యులతో పాటు వైద్యాధికారి డెంటల్ సర్జన్, ఫిజియోథెరపిస్ట్, ఆర్దియాలజిస్ట్, క్లినికల్ సైకాలజిస్ట్, మర్లీ ఇంటర్వెన్షన్ ఎడ్యుకేటర్, సోషల్ వర్కర్, ల్యాబ్ టెక్నీషియన్, డెంటల్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సులు, డేటా ఎంట్రీ ఆపరేటర్, మేనేజర్ ఉంటారని తెలిపారు. అనంతరం వైద్యాధికారి సృజన ఎల్సిడి ప్రొజెక్టర్ ద్వారా పుట్టుక నుండి 18 సంవత్సరముల వయసుగల విద్యార్థులలో వచ్చే వ్యాధులు, లోపాలను ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఇర్ఫాన్, ప్రొజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న హఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరం లోని వైఎస్ఆర్ సర్కిల్‌లో కర్నూలు మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, నగర మేయర్ బి.వై రామయ్య, వైసిపి కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు కలిసి సోమవారం వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి గజమాల, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్ : కల్లూరు అర్బన్ శరీన్ నగర్ లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలు 29వ వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేసి కార్యక్రమంలో పాల్గొన్న వారికి కేక్ తినిపించి వైఎస్ఆర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, కల్లూరు అర్బన్ కార్పొరేటర్లు నరసింహులు, దండు లక్ష్మి కాంతారెడ్డి, సానా శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, గాజుల శ్వేతా రెడ్డి, వైజా అరుణ నాయకులు షాపూరి వీరయ్య పెద్దపాడు శ్రీధర్ రెడ్డి ఉలిందకొండ రమణారెడ్డి పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్ఆర్

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా హృదయాలలో సుస్థిర స్థానం సాధించిన గొప్ప నేతని చిరస్మరణీయుడని కాంగ్రెస్ పార్టీ నంద్యాల డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మీనరసింహ యాదవ్ అన్నారు. కల్లూరు అర్బన్ నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని దామోదర్ సంజీవయ్య భవన్లో వైఎస్ జయంతి ఘనంగా నిర్వహించారు. అనాథ ఆశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంచిపెట్టారు.

సి బెళగల్ : సి.బెళగల్ లోని వైఎస్ఆర్ సర్కిల్‌లో వైఎస్ జయంతి సందర్భంగా వైసిపి నాయకులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఆదిమూలపు సతీష్, ఎంపిపి బొంతల మునెప్ప, తదితరులు సందడి చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకంతో కేక్ కేక్ కట్ చేసి పూలమాలలతో నివాళులు అర్పించారు.

వెల్దుర్తి : వెల్దుర్తి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. పేద ప్రజల మనసులో చెదరని ముద్ర వేసుకున్న మహానేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి అని కంగాటి శ్రీదేవమ్మ కొనియాడారు.పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కు నివాళి అర్పిస్తున్న శ్రీదేవి

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకు రాజశేఖర్, షరీఫ్

గడియారం హాస్పిటల్ సమస్యలను పరిష్కరించండి

డాక్టర్ ,సిబ్బందిని, నియమించాలి -మౌలిక వసతులు మెరుగుపరచాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు పాత బస్తిలోని గడియారం హాస్పిటల్‌లో డాక్టరు, నర్స్, సిబ్బందిని నియమించి, మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం నగర కార్యదర్శి ఎం. రాజశేఖర్ ,నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి. షరీఫ్, కె.రామకృష్ణ కలసి కమిషనర్‌కు వినతి పత్రం సవ ఎర్పించారు. వారు మాట్లాడుతూ గడియారం హాస్పిటల్ 130 సంవత్సరాల ,ఘనమైన చరిత్ర ఉందన్నారు. ఇది కాన్పులకు ప్రత్యేకమైన ఆస్పత్రిగా గుర్తింపు ఉందన్నారు. ఈ ఆసుపత్రిలో అల్లోపతి డిస్పెన్సరీ ఉందని ,ఇక్కడ మెయిల్ ,ఫిమేల్ డాక్టర్లు , నర్స్ , సిబ్బందిపోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ పోస్టులను ఇప్పటివరకు, భర్తీ చేయలేదని తెలిపారు. మదర్ చైల్డ్ హాస్పిటల్ సంబంధించి గైనిక్ డాక్టరు, కూడా ఆయాలు, నర్సులు, లేకపోవడం విచారకరమన్నారు. ఖండేరి వీధి, ఖల్ల వీధి, బండి మెట్ట , ఛత్రీబాగ్ ,పూల బజార్, ఖడక్‌పుర, ఎర్ర బురుజు తదితర ప్రాంతాలలో ఉండే పేద, మధ్య తరగతి ,ప్రజలకు ఎంతో అందు బాటులో ఉందన్నారు. డాక్టర్లను, నర్సులను, సిబ్బందిని, నియమించి మౌలిక వసతులు కల్పించాలని , వారు కమిషనర్ ను కోరారు. కమిషనర్, భార్గవ తేజ మాట్లాడుతూ గడియారం హాస్పిటల్ సమస్యల పరిష్కారం కోసం వీలైనంత, త్వరగా చర్యలు తీసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రిజిస్ట్రేషన్ అధికారులపై చర్యలకు వినతి

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జెసికి ఫిర్యాదు

కర్నూలు కలెక్టరేట్: గతంలో మా నాన్నకు కేటాయించిన స్థలాన్ని అక్రమార్కుల పేరిట నకిలీ రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రర్లపై చర్యలు తీసుకోవాలని కర్నూలుకు చెందిన ఆర్ అన్నయ్య జాయింట్ కలెక్టర్‌ను కోరారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జెసికి ఫిర్యాదు చేశారు.1982లో సర్వే నెంబర్ 19/1 336, 337 లో 48వ ప్లాటులో మూడు సెట్ల స్థలాన్ని ప్రభుత్వం మానాన్నకు ఇచ్చిందని, ఈ స్థలంలో తాము బేస్‌మట్టం కట్టుకొని గుడిసె వేసుకున్నామని తెలిపారు. ఈ స్థలాన్ని ఎలాంటి పత్రాలు లేకుండానే కర్నూలు సబ్ రిజిస్ట్రార్లు చైతన్య రాయల్, ప్రవీణ్ కుమార్ అక్రమార్కుల నుంచిడబ్బు తీసుకొని రెండు నెలల వ్యవధి లోనే 2021 డిసెంబర్ 19న, 19304 /2022 ఒకటి, 2022 ఫిబ్రవరి 16న 2401/2023 డాక్యుమెంట్ నెంబరుతో రెండోసారి మరో అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని పేర్కొన్నారు. స్పందించిన జెసి వెంటనే సర్వే నెంబర్ 19/1 336,337 భూముల నకిలీ రిజిస్ట్రేషన్లపై విచారణ చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆర్‌డిఒను ఆదేశించారు. పేదల డి పట్టా భూమికి నకిలీ పత్రాలు పెట్టి రిజిస్ట్రేషన్ చేస్తూ బాధితులను బెదిరించి భూ కబ్జాలకు పాల్ప డుతున్న సూత్రధారి ప్రభుత్వ టీచర్ వెంకటేష్ నాయక్, ఆయన అనుచరుల పైన చర్యలు తీసుకోవాలనిఫిర్యాదు చేశారు. జెసి స్పందిస్తూ కర్నూలు రూరల్ సిఐని ఈ వ్యవహారంపై విచారణచేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విజ్ఞాన దీపం వెలిగించేది ఉపాధ్యాయులే

- యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రధానోపాధ్యాయుని సన్మానిస్తున్న నాయకులు

విద్యార్థుల్లో అక్షరంతో విజ్ఞాన దీపం వెలిగించేది ఉపాధ్యాయులేనని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.నాగమణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప తెలిపారు. సోమవారం మండలంలోని మాధవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.భాస్కర్ బాబు ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థుల జీవితాలకు బాటలు వేశారని కొనియాడారు. పని చేసిన ప్రతిచోటా క్రమశిక్షణతో, బాధ్యతతో విధులు నిర్వర్తించారని తెలిపారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో ఆరేళ్లు పని చేసి విరమణ చెందిన భాస్కర్ బాబు ఆరోగ్యంతో ప్రశాంత జీవనం సాగించాలని ఆకాంక్షించారు. అనంతరం భాస్కర్ బాబు దంపతులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గురుస్వామి, మండల సీనియర్ నాయకులు విజయ్ కుమార్, రామన్న, అరవింద్, ఎం.రాజు, రవికుమార్ పాల్గొన్నారు.

బీసీ విద్యార్థినులకు హాస్టల్ వసతి కల్పించాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయింపు

ప్రజాశక్తి - ఆదోని

బీసీ ప్రీమెట్రిక్ గర్ల్స్ హాస్టల్ బీసీ విద్యార్థినులకు హాస్టల్ వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కోరారు. సోమవారం విద్యార్థినుల తల్లిదండ్రులతో కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థినులకు వారం రోజుల్లో సీటు కేటాయిస్తామని గతంలో ఎమ్మెల్యే పార్థసారథి చెప్పారని అన్నారు. దరఖాస్తు చేసుకుని దాదాపు నెలరోజులైనా ఇంతవరకు సీటు కేటాయించకపోవడం విచారకరమన్నారు. రోజు చార్జీలు చెల్లించలేక తరగతులకు సకాలంలో హాజరు కాలేక నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే సీట్లు కేటాయించాలని, లేకపోతే విద్యార్థినుల తల్లిదండ్రులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు గౌస్, శశిధర్, మోహన్, నాగరాజు, అమ్రేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య దారుణం

- సమతా సైనిక్ దళ్ రాయలసీమ కన్వీనర్ రంగన్న

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

తమిళనాడులో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య దారుణమని సమతా సైనిక్ దళ్ రాయలసీమ కన్వీనర్ సి.రంగయ్య విమర్శించారు. సోమవారం సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ హత్య కేసును సిబిఐకి అప్పగించి రాజకీయ ప్రలోభాలకు అతీతంగా విచారణ జరిపి నేరస్తులకు శిక్షను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్మ్ స్ట్రాంగ్ గొప్ప నాయకత్వం ఉన్న నాయకులని, న్యాయవాదిగా ఎన్నో సేవలు చేసిన త్యాగధనుడు అని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించక పోతే దళిత, బహుజనుల ఆక్రోశానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ పరమేష్, యువనాయకులు జిల్లా అధ్యక్షులు నల్లన్న, బలరామ్, రాముడు, నర్సప్ప, సీనియర్ నాయకులు నాగప్ప, రాజోళప్ప, చిన్న రంగన్న, ఈరన్న, తిక్కయ్య, పెటయ్య, వీరేష్ పాల్గొన్నారు.

డెంగీ నివారణపై ర్యాలీ

ప్రజాశక్తి - హొళగుంద

డెంగీ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా సోమవారం హొళగుంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ న్యూటన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. పిహెచ్ఎన్ విశ్రాంతమ్మ, ఎంపిహెచ్ఇఒ రవీంద్రనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ న్యూటన్ మాట్లాడారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెందుతాయని, దోమకాటు వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించడం, పరిసరాల్లో నీరు నిల్ల ఉండకుండా చూసుకోవడం, వేపాకు పొగ వేసుకోవడం, దోమతెరలు వాడి దోమకాటు నుంచి రక్షణ పొందాలని సూచించారు.

నిబంధనలకు విరుద్ధంగా విధులు

- కార్యాలయం చుట్టూ తిరిగినా పట్టించుకోరా..?
- బాధితుల ఆవేదన

ప్రజాశక్తి - చిప్పగిరి

తహశీల్దార్ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు విధులు నిర్వహిస్తున్నారని బంటనహాల్ గ్రామానికి చెందిన గోవిందమ్మ, లక్ష్మీదేవి విమర్శించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో కలిసి ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించారు. బాధితులు తహశీల్దార్ పద్మజను కలిసి తమ గోడును వెళ్లబుచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ భూమిని వేరే వారు అడంగల్ ఎక్కించుకొని అవినీతికి పాల్పడ్డారని, రెవెన్యూ అధికారులు అందుకు సహకరించారని తెలిపారు. వెంటనే తమ భూమిని హోల్డ్‌లో ఉంచాలని పత్తికొండ ఆర్‌డిఒను, చిప్పగిరి తహశీల్దార్‌ను కోరారు. అడంగల్ ఎక్కించుకున్న వారి వద్ద నుంచి డబ్బులు తీసుకుని, నిబంధనలు ఉల్లంఘించి విఆర్ఒతో కలిసి అందరూ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. బంటనహాల్ గ్రామంలో సర్వే నెంబర్ 145లో రెండెకరాల పొలం భీమప్ప, లక్ష్మమ్మ పేర్ల మీద ఉందని తెలిపారు. వీరికి ముగ్గురు కుమారులు అని, ముగ్గురూ చనిపోయారని చెప్పారు. ఆ ముగ్గురి భార్యలకు 66 సెంట్ల చొప్పున ఉందన్నారు. సరోజమ్మ పేరు మీద రెండెకరాల పొలం చేయించుకొని ఇతరులకు అమ్మారని తెలిపారు. విషయం తెలుసుకొని అమ్మకానికి మునుపే కార్యాలయానికి వచ్చి అడంగల్ హోల్డ్‌లో ఉంచాలని పత్తికొండ, చిప్పగిరి కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పారు. సమస్యను పరిష్కరించకపోతే తాము ఆత్మహత్య చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ పద్మజ మాట్లాడుతూ... 'రేపు రండి.. ఆర్‌డిఒకు పంపిన కాపీ చూపిస్తాన'ంటూ సమాధానం దాటవేశారు. నెలల తరబడి తిరుగుతూనే ఉన్నామని, చిప్పగిరి తహశీల్దార్ కార్యాలయంలో తమకు పని జరగడం లేదని తెలిపారు. డబ్బులు తీసుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారంటూ బాధితులు వాపోతూ తహశీల్దార్‌తో వాగ్వాదానికి దిగారు. తమకు న్యాయం జరిగేంత వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని, అధికారులు అడంగల్ ఎలా మార్చారని నిలదీశారు. అడంగల్ హోల్డ్‌లో ఉంచి ఉంటే సరోజమ్మ వేరే వారికి అమ్మేవారు కాదని, ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. తమకు న్యాయం జరగకపోతే కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

తహశీల్దార్ పద్మజ వివరణ...

బంటనహాల్ గ్రామ సర్వే నెంబర్ 145లో రెండెకరాల పొలంలో వీరి ముగ్గురికి సమభాగం ఉందని, వీరిలో ఒకరు నిబంధనలకు విరుద్ధంగా ఆమె పేరు మీద మార్చుకొని వేరే వారికి అమ్మడం, అప్పటి అధికారులు రికార్డులు తారుమారు చేయడం, పూర్తిగా విచారించి నివేదికను పత్తికొండ ఆర్‌డిఒ కార్యాలయానికి పంపినట్లు తహశీల్దార్ పద్మజ తెలిపారు. ఆర్‌డిఒ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

వైసిపి నాయకులు పంథా మార్చుకోవాలి

- జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప

ప్రజాశక్తి - ఆదోని

అధికారం కోల్పోయిన వైసిపి నాయకులు దౌర్జన్య ధోరణి అవలంభిస్తూ అధికారులను ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలని జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప సూచించారు. సోమవారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం చేపట్టి నెల రోజులు కూడా కాలేదని, అప్పుడే కూటమి నాయకులపై దుమ్మెత్తి పోయడం సమంజసం కాదన్నారు. సోషల్ మీడియాలో ఎమ్మెల్యే పార్థసారథిపై ట్రోల్ చేయడం మానుకోవాలని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న ఆదోనిలో చిచ్చు రేపవద్దని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే పార్థసారథిపై కొందరు పని కట్టుకొని దుష్ప్రచారం చేయడం తగదన్నారు. కూటమి నాయకుల మధ్య ఎలాంటి విభేదాలూ లేవని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పార్థసారథి జరిపిన సమీక్షకు ఆహ్వానం లేదని మున్సిపల్ కమిషనర్‌పై వైస్ ఛైర్మన్ నరసింహులు చిందులు వేయడం సమంజసం కాదన్నారు. అధికారం మారినా ఇంకా తమ పెత్తనమే జరగాలని వైసిపి నాయకులు వ్యవహరించడం మానుకోవాలని తెలిపారు. జనసేన నాయకులు రేణు వర్మ, రాజశేఖర్, చంద్రశేఖర్, రాజశేఖర్, పులి రాజు, వెంకటేష్, చిరుత రాజశేఖర్, శ్యామ్, తరుణ్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మల్లప్ప

గుడిసె దగ్ధం - ఆస్తి నష్టం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని చిన్నకమేలా వీధిలో నివాసం ఉంటున్న రఫీక్ గుడిసె సోమవారం అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. బాధితుల వివరాల మేరకు... చిన్నకమేలా వీధిలో నివాసముంటున్న రఫీక్ కుటుంబ సభ్యులు వ్యవసాయ కూలీ నిమిత్తం గుడిసె నుంచి వెళ్లిపోయారు. ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధమైంది. ఈ ప్రమాదంలో బియ్యం, బట్టలు, ఇతర సామగ్రి బూడిద పాలయింది. స్థానికులు తలుపులు పగులగొట్టి సిలిండర్ బయటికి తీయడంతో చుట్టుపక్కల ఎలాంటి ప్రమాదమూ సంభవించలేదు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, తమకు రక్షణ కల్పించే గుడిసె దగ్ధం కావడంతో తాము వీధిపాలయ్యామని బాధితుడు రఫీక్ వాపోయారు.

ఎమ్మెల్యే బీవీ తరపున ఆర్థిక సాయం

ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు 11వ వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ కె.జాంగిర్ బాష ఆర్థిక సహాయం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకునే బాధితుల సమస్యలు అడిగి తెలుసుకుని, 10 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ కె.ఫరీద్, యూనిట్ ఇన్‌ఛార్జీ కె.ఖాదర్ బాష, టిడిపి కార్యకర్తలు జగదీష్, రహంతుల్లా, జుబేర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

CHANGE OF NAME

I, RACHEPALLI KULASEKHARA (Old Name) S/o RACHEPALLI CHALAPATHI NAIDU residing at # 2-30, Kaminahal Village and Post, Halaharvi Mandal, Kurnool (Dist.) Changing my name from RACHEPALLI KULASEKHARA to **RACHEPALLI KULASEKHAR** (New Name). Hence for, I am being called as **RACHEPALLI KULASEKHAR** for all purposes.

డిమాండ్స్ డేను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న

ప్రజాశక్తి - ఆదోని

కనీస వేతనం అమలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ 10న దేశవ్యాప్త కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, మండల కార్యదర్శి బి.వీరారెడ్డి కోరారు. సోమవారం ఆదోనిలోని సుందరయ్య భవన్‌లో మండల అధ్యక్షులు జయ రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. 24 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా సవరించారని, ఈ చట్టాలను రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, మినిమం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా, అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యుటీ ఇవ్వాలని కోరారు. ఆటో కార్మికులు బంగారయ్య, వీరేష్, భవన నిర్మాణ కార్మికులు హనుమంతు, రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే ఆదోనిలోని సిడిపిఒ కార్యాలయంలో సిడిపిఒకు అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్స్ డే వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, ప్రాజెక్టు రూరల్ అధ్యక్షులు వరలక్ష్మి మాట్లాడారు. అంగన్‌వాడీలు సోమక్క, లలిత, కరుణ, ఉషారాణి పాల్గొన్నారు. **ఆలూరు** అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీ వర్కర్స్‌తో పాటు సిఐటియు జిల్లా నాయకులు కెపి.నారాయణ స్వామిలు సూపర్‌వైజర్ పద్మజకు డిమాండ్ నోటీసు అందజేశారు. ప్రాజెక్టు నాయకులు వెంకటలక్ష్మి, నాగరత్న, చంద్రమ్మ, నీలవేణి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** సిడిపిఒకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధనమ్మ, నాగలక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి బి.రాముడు, పట్టణ మండల నాయకులు కె.శైలజ, యుఎం.నాగలక్ష్మి, కె.మున్నీసా బేగం, బి.పార్వతి, వి.జయమ్మ పాల్గొన్నారు.

ఆదోనిలో మాట్లాడుతున్న ఈరన్న

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.1326 /2021

కొమ్ము బాల రాజు మరియు ఒకరు. ...వాదులు

-ఎదురి-

కురువ రామకృష్ణా మరియు ఐదుగురు. ...ప్రతివాదులు

5 వ ప్రతివాదికి దావా సమన్లు

పైనెంబరు దావాలో వాదులు, ప్రతివాదుల పై దావా షెడ్యూలు ఆస్తిలో ప్రవేశించకుండా వాదుల హక్కుకు భంగం కలిగించకుండా పరమనెంట్ ఇంజక్షన్ ఇప్పించమని కోరుతూ దావా దాఖాలు చేసినారు. ఇందులో 5 వ ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 23-7-2024 వతేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule : The house site pattas bearing no.200 and 213, which were assigned to the Plaintiffs and same are situated in Sy.no. 79/2B(2-C) of Kallur Village, Kallur mandal, Kurnool Dist., by the then Tahslidar, Kallur in her proceedings No.RCB/829/10, dated. 02-04-2011.,

The Boundaries of the 1st Plaintiff's Plot:
North by : Road
East by : Road
South by : Plot no.201
West by : Plot no.213

Measurement of Plot : 33 feet x 16 1/2 feet =Ac.0-01 1/4 cents
The Boundaries of the 2nd Plaintiff's Plot:
North by : Road
East by : Plot no.200
South by : Plot no.212
West by : Road

Measurement of Plot : 33 feet x 16 1/2 feet =Ac.0-01 1/4 cents

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 23-7-2024

ఎమ్.ఆర్. కృష్ణా,
యస్. పాపన్న
వాదిపరం న్యాయవాదులు,
కర్నూలు.

'జింకల బారి నుంచి పంటలను కాపాడండి'

ప్రజాశక్తి - ఆస్పరి

జింకల బారి నుంచి పంటలను కాపాడాలని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ ఈరమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో గత 15 ఏళ్ల నుంచి జింకల సమస్యను పరిష్కరించాలని రైతులు అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. ప్రతేడాది ఖరీఫ్, రబీలో పంటలు వేసినప్పుడు మొలక దశలోనే పంటలను జింకల మందలు నాశనం చేస్తున్నాయని వాపోయారు. అధికారులు పంట నష్టపరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. పంట చేతికి వచ్చేంత వరకు రైతులు రాత్రనక, పగలనక పొలాల్లోనే గుడిసె వేసుకొని పంటలను కాపాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రెవెన్యూ, జిల్లా ఫారెస్ట్ యంత్రాంగం చర్యలు తీసుకుని దేవరగట్టు దగ్గర జింకల పార్కు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. లేకపోతే మండలంలోని రైతులను సమీకరించి ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతుసంఘం మండల నాయకులు రామాంజినేయులు, సుందరరాజు, రవి, నాగరాజు, సుదర్శన్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతికి బాటలు : ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఉచిత ఇసుక పాలసీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సొంతింటి కలను నిజం చేయడానికి ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఉచిత ఇసుక పాలసీ ప్రవేశ పెట్టడం ద్వారా రాష్ట్రంలో నిర్మాణ రంగం ఊపందుకోనుందని చెప్పారు. ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తూ జిఒ 43 విడుదల చేశారని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన ఇసుక అందుబాటులో ఉంచాలన్నదే టిడిపి విధానమని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి ఇసుక మాఫియాతో రూ.కోట్లు కొల్లగొట్టారని దుయ్యబట్టారు. **పెద్దకడబూరు**లో తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కుంటుపడిన నిర్మాణరంగం పూర్తిగా కోలుకుంటుందని తెలిపారు. ఉచిత ఇసుక విధానం వల్ల కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. **నందవరం**లో కర్నూలు పార్లమెంట్ వాల్మీకి సాధికార కమిటీ సభ్యులు బోయ వీరేష్, ఎంపిటిసి బోయ వెంకటేశ్వరమ్మ మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఇసుకను కేవలం ఒక ఆదాయ వనరుగా చూసిందని, పేదలకు ఇసుక అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. ఉచిత ఇసుక పాలసీ రావడంతో గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లో టిడిపి కర్నూలు పార్లమెంట్ కురువ సాధికారిక కమిటీ సభ్యులు కెటి.వెంకటేష్ మాట్లాడారు. ఉచిత ఇసుక విధానం వల్ల అనేక మంది కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, లబ్ధిదారులకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. **కౌతాళం :** ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీ నెల రోజుల్లో నెరవేరుస్తున్నామని టిడిపి సీనియర్ నాయకులు చూడి ఉల్లిగయ్య, సురేష్ నాయుడు, ముత్తు రెడ్డి, రామిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక ప్రారంభ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని మండలంలోని గుడికంబాలి వద్ద ఉచిత ఇసుక రీచ్‌ను ప్రారంభించారు. తోవి రామకృష్ణ, జ్ఞానేశ్, అయ్యన్న, బసలదొడ్డి ఈరన్న, నాయకులు వెంకటపతి రాజు, చిన్న, సతీష్ నాయుడు, రాజానందు, టిప్పు సుల్తాన్, జనసేన రామాంజినేయులు, మాలపల్లి లక్ష్మయ్య, లక్ష్మన్న, లక్కీ గోవిందు, గోపాల్ నాయక్, మహాలక్ష్మి, రేనప్ప, నరసప్ప, ముక్కన్న, కురుగోడు, అయ్యప్ప, ఈరప్ప, మల్లయ్య, హనుమంతు ఈడిగ, సోము, రామన్న గౌడ్, చంద్రన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీవీ

నరవ రమాకాంత్‌రెడ్డి

కెటి.వెంకటేష్

కౌతాళంలో ఇసుక రీచ్‌ను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజా సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ఆర్

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి
- ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజా సంక్షేమ పథకాల ప్రదాత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి అని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కొనియాడారు. సోమవారం వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా రాఘవేంద్ర సర్కిల్‌లో ఉన్న వైఎస్ఆర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు వైఎస్ఆర్ అని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడుకున్నారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి గాలి వీచినా కర్నూలు ఉమ్మడి జిల్లాలో వైసిపి తరపున ఇద్దరే ఎమ్మెల్యేలుగా గెలిచారని, అందులో ఒకరు విరుపాక్షి కాగా, రెండో వ్యక్తి తానేనని తెలిపారు. వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి, నాయకులు రోగప్ప, పెట్రోలు బంక్ శ్రీనివాసులు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, చెట్నేహళ్లి సర్పంచి అంజిని, వగరూరు సర్పంచి వగరూరు లింగారెడ్డి, ఉప సర్పంచి హోటల్ పరమేష్, వీరనాగప్ప, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, రామాంజనేయులు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ, మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆదేశాల మేరకు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు, అభిమానులతో కలిసి వైఎస్ఆర్ సర్కిల్‌లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. వైసిపి యువనేత బుట్టా ప్రతుల్ మాట్లాడారు. మరుపురాని మహానేత కీర్తిశేషులు డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి అని, ఆయన ఆశయ సాధన వైసిపి లక్ష్యమని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయారని తెలిపారు. వై.రుద్ర గౌడ్, బిఆర్.బసిరెడ్డి, శివారెడ్డి గౌడ్, గడ్డం నారాయణరెడ్డి, డాక్టర్ రఘు, కేశన్న, విరుపాక్షి రెడ్డి, నజీర్ అహ్మద్, సునీల్ కుమార్, భీమి రెడ్డి పాల్గొన్నారు. **చిప్పగిరి** బస్టాండ్ దగ్గర ఎమ్మెల్యే విరుపాక్షి ఆదేశాల మేరకు వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి మండల కో కన్వీనర్ సత్తిరెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాములు, కో ఆప్షన్ సభ్యులు సర్వర్ ఖాన్, ఎంపిటిసి సుంకన్న, వైసిపి నాయకులు కుందనగుర్తి నాగప్ప, నాగేంద్ర, లోకనాథ్, ధర్మేంద్ర, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, రమేష్, నాగరాజు, గురుదాసు, రంగస్వామి, గోవిందు, రాముడు, అంజి, నెట్టికల్లు, రాజు పాల్గొన్నారు. **ఆస్పరి**లో జడ్‌పిటిసి దొరబాబు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సోదరుడు వెంకటేశ్వర్లు, సర్పంచులు హరికృష్ణ, వెంకటేష్, ఎంపిటిసి రాధాకృష్ణ, నాయకులు మహానంది, శివ, లక్ష్మన్న, రంగన్న, ప్రకాష్, మోహన్, నాగన్న, వేణు, ప్రకాష్, రాజన్న, ఉసేని పాల్గొన్నారు. **ఆదోని**లో విద్యార్థి, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదోని ప్రభుత్వాస్పత్రి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతి రావు, పట్టణ అధ్యక్షులు సాయినాథ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవిశెట్టి వీరేష్, విద్యార్థి సంఘం నాయకులు బసవరాజు, వీరేష్, రంగన్న, ఆదోని మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఏజెంట్ నరసన్న, రమన్న యాదవ్ పాల్గొన్నారు. **ఆలూరు**లో ఎమ్మెల్యే విరుపాక్షి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఎంపిపి రంగమ్మ, కన్వీనర్ చిన్న ఈరన్న, మాదన్న, పెట్రోల్ బంక్ కిషోర్, కొట్టాల రాజు, మాజీ ఎంపిటిసిలు నాగేంద్ర, దేవరాజు, రామలింగ పాల్గొన్నారు. **దేవనకొండ**లో జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి, జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ తపాలా శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఎంపిపి భర్త లుమంబా, వైసిపి నాయకులు నిజాల్ రెడ్డి, హంపిరెడ్డి, దివాకర్ నాయుడు, తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ రాజా రెడ్డి, నారాయణరెడ్డి, కబీర్, వెంకటస్వామి, గఫూర్ పాల్గొన్నారు. **పెద్దకడబూరు**లో వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వచ్చి వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిపి రఘురాం, విజేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, లింగన్న, ముక్కరన్న, అర్లప్ప, దొడ్డిమేకల సర్పంచి చంద్రశేఖర్ పాల్గొన్నారు. **కౌతాళం**లో వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచి పాల్‌దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, తిక్కయ్య, అవతారం, సత్యప్ప స్వామి, వడ్డే రాముడు, భీమేష్, అబ్దుల్ సమద్, రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే వైసిపి సీనియర్ నాయకులు దాట్ల కృష్ణంరాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వైసిపి యువనాయకులు దాట్ల సుబ్బరాజు, గురు రాఘవేంద్ర రెడ్డి, గణపతిరాజు, దాట్ల యూత్ సభ్యులు బస్టాండ్ నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు వీరేశప్ప, కుమార్ రాజు, ఎంపిటిసి రాజ అహ్మద్, సత్య గౌడ్, ఆనంద్, ఉపేంద్ర గౌడ్, ఉల్లిగయ్య, జగదీష్, చాకలి లింగన్న, మూలేమని, నరసింహులు, వసంత్ గౌడ్, మోద్దీన్ సాబ్, ఎన్‌టిఆర్ నగర్ ఆనంద్, వీరేష్ బాబు, కాంతప్ప, జంబయ్య, మంజు, వెంకటేష్, రాము, సురేష్, వెంకన్న, జాన్, వైసిపి సోషల్ మీడియా శివ కుమార్ పాల్గొన్నారు.

కౌతాళంలో

ఎమ్మిగనూరులో నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

దేవనకొండలో నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

చిప్పగిరిలో

ఆలూరులో

పెద్దకడబూరులో

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ. నెం. 1441/2021

ఇన్ ఓ.యస్.నెం.1326 /2021

కొమ్ము బాల రాజు మరియు ఒకరు.
...అర్జీదారులు/వాదులు

-ఎదురి-

కురువ రామకృష్ణా మరియు ఐదుగురు
...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

5 వ రెస్పాండెంటుకు నోటీసులు

పైనెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంట్లు/ ప్రతివాదులపై దావా షెడ్యూలు ఆస్తిలో వీరు గాని, వీరి మనుష్యులుగాని ప్రవేశించకుండా అర్జీదారులు హక్కుకు భంగం కలిగించకుండా యాడ్ ఇంటరిమ్ ఇంజక్షన్ ఇప్పించమని కోరుతూ అర్జీదాఖాలు చేసినారు. ఇందులో 5 వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 23-7-2024 వతేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule : The house site pattas bearing no.200 and 213, which were assigned to the Plaintiffs and same are situated in Sy.no. 79/2B(2-C) of Kallur Village, Kallur mandal, Kurnool Dist., by the then Tahslidar, Kallur in her proceedings No.RCB/829/10, dated. 02-04-2011.,

The Boundaries of the 1st Plaintiff's Plot:
North by : Road
East by : Road
South by : Plot no.201
West by : Plot no.213

Measurement of Plot : 33 feet x 16 1/2 feet =Ac.0-01 1/4 cents
The Boundaries of the 2nd Plaintiff's Plot:
North by : Road
East by : Plot no.200
South by : Plot no.212
West by : Road

Measurement of Plot : 33 feet x 16 1/2 feet =Ac.0-01 1/4 cents
South : land of Naraspuram Moshanna,

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 23-7-2024

ఎమ్.ఆర్. కృష్ణా,
యస్. పాపన్న
వాదిపరం న్యాయవాదులు,
కర్నూలు.

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
కర్నూలు ఉమ్మడి జిల్లా ఎడ్యుకేషన్
ప్రత్యేక అనుబంధం
4 పేజీలు
జులై 2024



ఉత్తమ బోధనే లక్ష్యం

- అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు
- బడి బయట ఉండే పిల్లలను గుర్తిస్తాం
- ప్రజాశక్తితో జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించడమే లక్ష్యంగా విద్యాశాఖ పనిచేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ పేర్కొన్నారు. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడి బయట ఉండే పిల్లలను గుర్తించి వెంటనే వారిని పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు...

విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

డిఇఒ : కర్నూలు జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లోని చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఉపాధ్యాయుల ద్వారా మరింత నాణ్యమైన బోధన అందేలా కృషి చేస్తున్నాం. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడే విధంగా ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులను తయారు చేస్తాం. ఇప్పటికే అన్ని పాఠశాలలో డిజిటల్ బోర్డులు కూడా ఏర్పాటు చేశాం. వాటి ద్వారా విద్యార్థులకు సబ్జెక్టులపై మరింత లోతైన అవగాహన కల్పిస్తున్నాం.

పశ్చిమ ప్రాంతంలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది..? అక్కడ విద్యార్థుల నమోదుకు ఎలాంటి చర్యలు చేపట్టారు..?

డిఇఒ : ఆదోని పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గకుండా ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుంది. అక్కడ విద్యార్థుల తల్లిదండ్రులు వలసలకు వెళితే వారి కోసం ప్రత్యేకంగా సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు

వార్త 3లో

జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుకు చర్యలు

- నేను బడికి పోతా పోగ్రామ్ ద్వారా బడి ఈడు పిల్లలందరూ బడిలోకి...
- సకాలంలో స్టూడెంట్స్ కిట్లు అందజేత-ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు..
- ప్రజాశక్తితో జిల్లా విద్యాశాఖ అధికారి కె.సుధాకర్ రెడ్డి

'జిల్లాలో విద్యాప్రమాణాలు మెరుగు పరచడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం. నేను బడికి పోతా పోగ్రామ్ ద్వారా బడి బయట ఉన్న పిల్లలందరిని బడిలో చేర్పించే కార్యక్రమం చేపట్టాం.' అని నంద్యాల జిల్లా విద్యా శాఖధికారి కె. సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రజాశక్తి ఆధ్వర్యంలో విద్యా ప్రత్యేక అనుబంధానికి డిఇఒ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

వార్త 3లో

మంత్రిని కలిసిన మంజులాదేవి

మంత్రి నాదెండ్ల మనోహర్‌కు బొకే అందజేస్తున్న ఎపి ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఎపి ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల దేవి సోమవారం తెనాలిలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న స్టాఫ్ నర్సుల సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశాభావం తమలో ఉందని మంజులదేవి మంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్టాఫ్ నర్స్ స్వర్ణ కుమారి, హెడ్ నర్స్ లక్ష్మి పాల్గొన్నారు.

నీట్ పరీక్షను రద్దు చేయాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నీట్ పేపర్ లీకేజీ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నీట్ పరీక్షలు రద్దు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ రాజకుమారిని కలిసి నాయకులు వినతిపత్రం సమర్పించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్రాలకే అప్పగించాలని, ఎన్‌టిఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని కోరారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎస్‌టియు

ప్రజాశక్తి - చాగలమర్రి

అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ఎస్‌టియు లక్ష్యమని సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివశంకర్, రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాగేంద్ర కుమార్‌లు తెలిపారు. ఎస్‌టియు మండల శాఖ అధ్యక్షులు మస్తాన్ భాష, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు ఆధ్వర్యంలో సోమవారం మండలం లోని చాగలమర్రి బాలుర, బాలికల, చింతలచెరువు, చిన్నవంగలి ఉన్నత పాఠశాలలు, పెద్దవంగలి, కస్తూరిభా పాఠశాలలో సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్ బాషా, ఆర్థిక కార్యదర్శి మహబూబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

.సభ్యత్వ నమోదు చేస్తున్నదృశ్యం

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రుద్రవరం

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే అతిసార వ్యాధి దరి చేరదని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అమర్నాథరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అడపాదడపా కురుస్తున్న వర్షాల కారణంగా తాగునీరు కలుషితమై సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించామన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ అమరనాథరెడ్డి

తాగునీరు, పారిశుధ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రుద్రవరం

గ్రామాలలో కురుస్తున్న వర్షాల కారణంగా తాగునీరు; పారిశుధ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని యుఓపిఆర్‌డి శ్రీనివాస శర్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్‌లు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తాగునీరు, పారిశుధ్యంపై సోమవారం వారు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాలలోని కాలనీలలో పారిశుధ్యం లోపించినా, తాగునీరు సరఫరా పైపులు లీకేజీలు అయినా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఇంటర్ విద్యలో ఉన్నత ప్రమాణాలు

- జిల్లా వృత్తి విద్యాధికారి సునీత

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఇంటర్ విద్యలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు జిల్లా వృత్తి విద్యాధికారి సునీత తెలిపారు. ప్రత్యేక విద్యా సంచిక సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. ఆమె మాటల్లో.... జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల కింద 137 కళాశాలలు నిర్వహింపబడుతున్నట్లు సునీత తెలిపారు. అందులో ప్రభుత్వ కళాశాలలు 21, గిరిజన సంక్షేమ కళాశాలలు -3, బిసి సంక్షేమం కింద కళాశాలలు 3, సాంఘిక సంక్షేమం కింద 6 కళాశాలలు నిర్వహిస్తుండగా హైస్కూల్ పరిధిలో 2 కళాశాలలు ఉన్నాయి. ఈ ఏడాది మరో మూడు కళాశాలలు వచ్చాయన్నారు. మోడల్ పాఠశాలల పరిధిలో 19, కెజిబివి పరిధిలో 27 కళాశాలలు, ప్రభుత్వ యాజమాన్యం కింద నిర్వహిస్తున్నామని తెలిపారు. 67 కళాశాలలు ప్రయివేట్ యాజమాన్యం కింద నడుస్తున్నాయన్నారు. ఈ ఏడాది జిల్లాలో 70 శాతం ఉత్తీర్ణతను ద్వితీయ సంవత్సరంలో సాధించగా, ప్రథమ సంవత్సరంలో 59 శాతం వదినతో సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగునకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేయడంతో పాటు రివిజన్ టెస్ట్ లు పెట్టడం, మోడల్ టెస్ట్‌లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న సబ్జెక్టులకు గెస్ట్ ఫ్యాకల్టీగా లెక్చరలను నియమించి విద్యార్థులకు విద్యాబోధన చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. 2024-2025 విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

మాట్లాడుతున్న జిల్లా వృత్తి విద్యాధికారి సునీత

తైక్వాండో క్రీడాకారులకు సినీ నటుడు సుమన్ బెల్టులు ప్రదానం

క్రీడాకారులను, కోచ్‌ను అభినందిస్తున్న సినీ నటుడు సుమన్

ప్రజాశక్తి - కర్నూలు జిల్లా పరిషత్

ప్రముఖ సినీ నటుడు సుమన్ కర్నూలు బళ్లారి చౌరస్తాలోని సూరజ్ గ్రాండ్ హోటల్‌లో తైక్వాండో క్రీడాకారులకు కలర్ బెల్టులు, మెడల్స్ సాధించిన క్రీడాకారులను సోమవారం అభినందించారు. బెల్టులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ కోచ్ షబ్బీర్ హుస్సేన్ ఇంత మంది క్రీడాకారులను తీర్చిదిద్ది పతకాలను సాధించడం సంతోషంగా ఉందన్నారు. కర్నూలు వాణిజ్య నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో బెల్టులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా డిఎస్‌పి బాషా హాజరయ్యారు. క్రీడాకారుల విన్యాసాలను తిలకించిన అనంతరం కలర్ బెల్టులు ప్రదానం చేశారు. ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో ఎస్.ఫరతుల్లా బ్రాంజ్ మెడల్ సాధించినందుకు డిఎస్‌పి బాషా, డాక్టర్లు, కోచ్ జి.షబ్బీర్ హుస్సేన్‌లు ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. క్రీడాకారులకు వివిధ కలర్ బెల్టులు ప్రదానం చేశారు. డిఎస్‌పి మాట్లాడుతూ ఆడపిల్లల ఆత్మరక్షణకు తైక్వాండో శిక్షణ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. కర్నూలు జిల్లాలో ఎన్ఐఎస్ సర్టిఫైడ్ కోచ్ ఎవరైనా ఉన్నారంటే అది షబ్బీర్ అని, ఆయన ప్రతిభను గుర్తించి ఎమ్మెల్యేలు, అధికారులు సహకరిస్తే మరిన్ని పతకాలు సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. తైక్వాండో సాధన కోసం పిల్లలను చేర్పించే తల్లిదండ్రులు 6302555345 సెల్ నంబర్‌ను సంప్రదించాలని కోచ్ జి.షబ్బీర్ హుస్సేన్ తెలిపారు.

తైక్వాండో క్రీడాకారులతో డిఎస్‌పి

నీట్‌లో 'ఎస్‌డిఆర్ ఆకాంక్ష' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నీట్-2024 ఫలితాల్లో ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజీ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ యస్. కొండా రెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యర్థినీ, విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పి.అక్షిత రెడ్డి 691, పి.లీల మమతా 676, జి.వైష్ణవి 645, ఎం.మధులిక 641, కె.సాయి కుమార్ రెడ్డి 629 మార్కులతో అద్భుతమైన ఫలితాలను సాధించిన్నట్లు చెప్పారు. మొత్తం 60 మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాయగా అందులో 600 మార్కులకు పైగా 8 మంది, 550 పైగా 16 మంది, 500 పైగా 26 మంది మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. అద్భుత ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను అభినందిచారు. ఇలాంటి అద్భుతమైన ఫలితాలను ప్రతి సంవత్సరం సాధించాలని మనస్పూర్తిగా కోరారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఈ ఫలితాలు రావడానికి గల కారణం బోధించిన అధ్యాపకులు, అధ్యాపకేతర బృందమన్నారు. అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ కొండారెడ్డి

కేక్ కట్ చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు

నిబంధనలు పాటించకపోతే చర్యలు

- మెరుగైన విద్యాబోధన అందించాలి - ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు - ప్రజాశక్తితో ఆర్ఐఓ గురువయ్య శెట్టి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ కళాశాలలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, లేకపోతే సంబంధిత కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని ఆర్ఐఓ ఎస్‌విఎస్ గురువయ్య శెట్టి పేర్కొన్నారు. ఇంటర్ విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళికను రూపొందించుకున్నట్లు వెల్లడించారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు..

జిల్లాలో ఎన్ని జూనియర్ కళాశాలలు ఉన్నాయి?

ఆర్ఐఓ : జిల్లాలో మొత్తం 157 జూనియర్ కళాశాలలో ఉన్నాయి. ఇందులో 22 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 16 ఏపీ మోడల్ స్కూల్ కళాశాలలు, 4 ఎయిడెడ్ కళాశాలలు, రెండు ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, 5 ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు ,82 ప్రైవేటు జూనియర్ కళాశాలలు, 25 కేజీబీవీ జూనియర్ కళాశాలలున్నాయి.

జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్ఐఓ : ఇంటర్మీడియట్ విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఉన్నతాధికారులు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ క్యాలెండర్ దాదాపుగా 232 రోజుల పాటు నిర్వాహణకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యార్థులకు అన్ని కళాశాల యాజమాన్యాలు తరగతులను నిర్వహించాలి. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఉన్నతాధికారుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

జిల్లాలో కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కళాశాలలు విచ్చలవిడిగా నిబంధనలు పాటించకుండా తరగతులు నిర్వహిస్తున్నాయి. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్ఐఓ : జిల్లాలో ప్రవేటు కార్పోరేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాలు ఎక్కడ కూడా అడ్మిషన్ల నిర్వహణలో ప్రచారం కల్పించరాదు. పెద్ద పెద్ద హెూర్డింగ్‌లు కూడా ఏర్పాటు చేయరాదు. ఎక్కడైనా నిబంధనలను ఉల్లంఘిస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. ఎక్కడైనా కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటి వాటికి నోటీసులు ఇచ్చి విచారణ చేస్తాం. నిబంధనలు ఉల్లంగించినట్లు విచారణలో తేలితే కళాశాలను సీజ్ కూడా చేస్తాం.

గతంలో ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందక తీవ్ర అవస్థలు పడ్డారు? ఈ ఏడాది ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్ఐఓ : ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలకు సంబంధించి గత ఏడాది ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. గతంలో టీటీడీ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలను ముద్రించి సరఫరా చేసే వారు. ఈ ఏడాది కూడా విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని నివేదిస్తాం.

ఇంటర్మీడియట్‌లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధనకు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు?

ఆర్ఐఓ : జిల్లా వృత్తి విద్యాధికారి సహకారంతో ఇంటర్మీడియట్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నాం. అందుకు అనుగుణంగా వారికి లక్ష్యాలను పెట్టి ఎప్పటికప్పుడు ప్రత్యేక తరగతులను కూడా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాం. ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తాం.

ఉత్తమ బోధనే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

చేశాం. ఇప్పుడు బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి బడి బయట ఉండకుండా పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించి వారికి విద్య ప్రాధాన్యత తెలియజేసి పాఠశాలల్లో విద్యార్థులు చేర్పించేలా చూస్తున్నాం.

ఇటీవల కాలంలో కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్స్ ప్రవేశాలకు అధికంగా డిమాండ్ ఉంది..? సీట్ల పెంపునకు చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కూడా విన్నవిస్తున్నాయి కదా..?

డిఇఒ : ఇటీవల కాలంలో కస్తూర్బా, మోడల్ స్కూల్స్‌తో పాటు ఇతర రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ల కోసం సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. మోడల్ స్కూల్స్, కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను అందులో ఉన్న సీట్లకు అనుగుణంగానే భర్తీ చేస్తున్నాం. ఇంకా సీట్లు పెంచాలని అనేక సంఘాలు కూడా డిమాండ్ చేస్తున్నాయి. వాటిని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది.

జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తున్నారు? ఫీజుల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డిఇఒ : ప్రభుత్వాన్ని నిబంధనలకు అనుగుణంగానే ఫీజులను వసూలు చేయాల్సి ఉంటుంది. ఎక్కడైనా కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలను ఉల్లంఘిస్తూ ఫీజులు వసూలు చేసినట్లు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సంబంధిత పాఠశాలలో తనిఖీ చేసి తగు చర్యలు తీసుకుంటాం. అధికంగా ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటాం.

ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల భర్తీ ద్వారా ఎంపికైన విద్యార్థుల నుండి కొన్ని యాజమాన్యాలు ఫీజులను వసూలు చేస్తున్నాయి..? అలాంటి యాజమాన్యాలపై ఏమైనా చర్యలు తీసుకున్నారా..?

డిఇఒ : ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల నుండి ప్రత్యేకంగా ఫీజులను వసూలు చేయకూడదు. అలా చేస్తే సంబంధిత పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే విచారణ చేస్తాం. కొన్ని ఫిర్యాదులు వచ్చాయి..వెంటనే సంబంధిత పాఠశాల యాజమాన్యాలతో మాట్లాడి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా విద్యాబోధన అందిస్తున్నాం.

జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుకు చర్యలు

- నేను బడికి పోతా పోగ్రామ్ ద్వారా బడి ఈడు పిల్లలందరూ బడిలోకి...
- సకాలంలో స్టూడెంట్స్ కిట్లు అందజేత-ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు..
- ప్రజాశక్తితో జిల్లా విద్యాశాఖ అధికారి కె.సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

'జిల్లాలో విద్యాప్రమాణాలు మెరుగు పరచడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం. నేను బడికి పోతా పోగ్రామ్ ద్వారా బడి బయట ఉన్న పిల్లలందరిని బడిలో చేర్పించే కార్యక్రమం చేపట్టాం.' అని నంద్యాల జిల్లా విద్యా శాఖధికారి కె. సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రజాశక్తి ఆధ్వర్యంలో విద్యా ప్రత్యేక అనుబంధానికి డిఇఒ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

జిల్లాలో పాఠశాలల విద్యా బలోపేతానికి విద్యా ప్రమాణాలు మెరుగుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?.

డిఇఒ: జిల్లాలోని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనను చేపడుతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫై అయిన ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యార్థికి అవసరమైన గుణాత్మకమైన విద్య ఇక్కడనే దొరుకుతుంది. కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించేదేమంటే వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పాఠశాల బలోపేతానికి పాటుపడాలి. విద్యార్థులకు తగ్గట్టుగా విద్యా బోధనలో శిక్షణ ఇచ్చి విద్యార్థులకు బోధన అర్థమయ్యే పద్దతిలో బోధించడం వంటి చర్యలు తీసుకుంటున్నాం.

జిల్లాలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలున్నాయి?

డిఇఒ: నంద్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 1955 ఉన్నాయి.. అందులో ప్రైమరీ పాఠశాలలు 1127,అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 351, ఉన్నత పాఠశాలలు 477 ఉన్నాయి.

ఈ పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులున్నారు?

డిఇఒ: ప్రైమరీ 16,286 మంది విద్యార్థులు, అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 54,181 మంది విద్యార్థులు, ఉన్నత పాఠశాలల్లో 1,61703 మంది విద్యార్థులు కాగా మొత్తం 3,22,175 విద్యార్థులు ఉన్నారు.

మూడు యాజమాన్యాల కింద ఎంతమంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు?

డిఇఒ: జిల్లాలోని ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలల కింద 11,519 మంది ఉపాధ్యాయులు విధుల్లో ఉన్నారు.

ఈ విద్యా సంవత్సరం 2024-25 కు ఎన్ని స్టూడెంట్స్ కిట్లు పంపిణీ చేశారు? అందరికి ఇచ్చారా...

డిఇఒ: ఈ విద్యా సంవత్సరానికి గాను 1,52, 013 ముందు విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్లు ఇవ్వడానికి ఇండెంట్ ఇచ్చాం. అందులో బ్యాగ్స్ 1,52,013, షూష్ 1,52,013, నోట్ బుక్స్ 9,51,500, బెల్టులు 1,03,961, డిక్షనరీలు 28,934, పాఠ్యపుస్తకాలు 13,37,152 ఇచ్చారు.

మధ్యాహ్న భోజన పథకం తీరు ఎలా ఉంది?

డిఇఒ: మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కాగా అమలు చేస్తున్నాం. విద్యార్థులు పాఠశాలలకు రెగ్యులర్‌గా వచ్చేలా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నది. మధ్యాహ్న భోజనంలో గుడ్లు, చిక్కీలు, రాగి జావా వంటివి ఇస్తాం.

పాఠశాలల పరిశుభ్రత ఎలా ఉంటుంది? వాటి నిర్వహణ పరిస్థితి వివరించగలరు

డిఇఒ: జిల్లాలోని పాఠశాలల్లో పరిశుభ్రతను పాటించేందుకు. జిల్లాలో మొత్తం 1,377 పాఠశాలలో టాయిలెట్స్ మెయింటెనెన్స్ ఫండ్ కింద పాఠశాలల పరిశుభ్రత కొరకు 300 మంది పిల్లలకు ఒక ఆయా చొప్పున పాఠశాల విద్యార్థుల సంఖ్యను బట్టి 1494 ఆయాలను నియమించాం. టాయిలెట్స్ క్లీనింగ్ కోసం వారికి నెలకు రూ.6,000 చొప్పున ఫిబ్రవరి 2024 వరకు నిధులు మంజూరు అయ్యాయి.

పాఠశాలలకు రాత్రి కాపలాదారులు ఉంటున్నారా?

డిఇఒ: జిల్లాలోని మొత్తం 198 పాఠశాలలకు రూ.6000 గౌరవ వేతనంతో రాత్రి కాపలాదారుల పోస్టులు మంజూరయ్యాయి. వాటిలో 192 పాఠశాలల్లో వ్యక్తులను నియమించాం. మిగిలిన ఆరు పాఠశాలలో నియామకము జరగవలసి ఉంది. నియమించిన వ్యక్తులకు ఫిబ్రవరి 24 వరకు జీతం మంజూరు చేస్తున్నాం.

జిల్లాలో సిబిఎస్‌ఇ కి ఎన్ని పాఠశాలలు ఎంపికయ్యాయి.

డిఇఒ: జిల్లాలో 69 పాఠశాలలు సిబిసికి ఎంపిక చేశారు. ఈ విద్యార్థులు 2025లో సిబిఎస్‌ఇ చే పదవ తరగతి పరీక్షలు రాస్తారు..

ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాలు ఎలా వచ్చాయి?

డిఇఒ: 2023-24 విద్యా సంవత్సరంలో మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు నంద్యాల జిల్లాలో 23, 787 మంది పరీక్షలకు హాజరయ్యారు, వారిలో 20,364 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నంద్యాల జిల్లా 85.62 శాతంతో 19వ స్థానంలో నిలిచింది. గతం కంటే ఈ ఏడాది ఉత్తీర్ణత పెరిగింది.

నాడు నేడు కింద పాఠశాలల పరిస్థితి ఏమిటి?

డిఇఒ: మనబడి నాడు నేడు మొదటి దశ రెండవ దశలో పనులు చేపట్టని ఉన్నత పాఠశాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా కొన్ని పాఠశాలలు, మొదటి దశ పాఠశాలలో ఇంకా అవసరమైన పనులు పూర్తి చేయుటకు పేజ్ 2 ఏను ప్రారంభించాం. దీని కింద జిల్లాలో మొత్తం 487 పాఠశాలల్లో టాయిలెట్స్, వంట గదులు, ఫర్నిచర్, నాడు-నేడు 10 కాంపోనెంట్స్, అవసరమైన చోట శిథిలావస్థలో ఉన్న తరగతి గదుల కూల్చివేతకు రూ.12 కోట్ల నిధులు మంజూరు చేయించాం. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్యతోపాటు, గ్రామీణ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించేందుకు విద్యాశాఖ పరిధిలో ఆదర్శ పాఠశాలలను ప్రారంభించాం. 2024-25 సంవత్సరానికి ఆరో తరగతిలో చేరుటకు 3,651 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే అందులో 1,501 విద్యార్థులకు ఆరవ తరగతిలో ప్రవేశం కల్పించాం.

ఉన్నత లక్ష్యం కలిగిన విద్యార్థుల మొదటి ఎంపిక...!
VELOCITY JUNIOR COLLEGE NANDYAL
వెలాసిటి జూనియర్ కాలేజ్
మునిసిపల్ స్టేడియం రోడ్, పద్మావతినగర్, నంద్యాల
వెలాసిటి విద్యార్థుల 'విజయకేతనం'
ఒక్కరా..? ఇద్దరా..? 86 మంది విద్యార్థులకు అత్యుత్తమ మార్కులు!
IPE-2024 Senior Inter ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన మా ఆణిముత్యాలు
980/1000 (BiPC) H.T.: 2422212907 SHAIK SUMAIYA TABASSUM
973/1000 (MPC) H.T.: 2422212436 PINNAPURAM NIRANJAN
950/1000 (CEC) H.T.: 2422212349 K. MYTHILY
IPE-2024 Junior Inter ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన మా ఆణిముత్యాలు
462/470 (MPC) H.T.: 2422112079 GINKA CHARITHA
460/470 (MPC) H.T.: 2422115779 VENIGANDLA VAISHNAVI
431/440 (BiPC) H.T.: 2422120375 JINKA VENKATA MADHU SREE

R.S. EDUCATIONAL INSTITUTIONS Adoni, Kurnool Dist., A.P.
ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభవార్త!
డాక్టర్ కోర్సు, ఇంజినీరింగ్ కోర్సు ఖర్చుతో కూడుకున్నవి అని అనుకుంటున్నారా?
జీవితంలో త్వరగా స్థిర పడాలనుకుంటున్నారా?
మరి ఎందుకు ఆలస్యం...
ఆర్ యస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పారా మెడికల్ సైన్స్
డిప్లమా ఇన్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) DMPHA(M)
డిప్లమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ DMLT
ఆర్ యస్ స్కూల్ ఆఫ్ నర్సింగ్
జనరల్ నర్సింగ్ & మిడ్‌వైఫరి (GNM)
R.S. EDUCATIONAL INSTITUTIONS వారు అందిస్తున్న కోర్సులలో నేడే అడ్మిషన్ పొందండి
ఎవరికి ఈ కోర్సులు సరిపోతాయి?
- వైద్యరంగం మీద ఇష్టం ఉండి, డాక్టరు కోర్సు చదవలేకపోతున్న వారికి
- ఆర్థికంగా ఉన్నత విద్యలు చదవలేమని భావించేవారు.
- నేను స్వంతం మా కుటుంబానికి, మా తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా ఉండాలనుకునేవారికి
ఉద్యోగ అవకాశాలు:
- దేశ విదేశాలలో అపారమైన ఉద్యోగావకాశాలు
- ప్రభుత్వ ప్రైవేటు ఆస్పత్రులలో ఉద్యోగావకాశాలు
- మండల, గ్రామ కేంద్రాలలో ఆర్.ఎం.పి. లుగా ఎక్కడయినా రోగులకు వైద్యం చేసే అవకాశం.
- ఆర్.టి.సి., రైల్వే, ఇ.ఎస్.ఐ., 108, 104 లలో అవకాశాలు
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక హెల్త్ కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లలో అవకాశం
ఈ కోర్సుల కాల వ్యవధి:
డిప్లమా కోర్సులు : 2 సంవత్సరములు జి.ఎన్.యం. కోర్సు : 3 సంవత్సరములు
ADONI, KURNOOL DIST., A.P. 7702894254
శ్రీ శివ రాముడు మేనేజ్‌మెంట్ & డైరెక్టర్
నరేష్ ఆచారి అడ్మిన్ స్టేటివ్ ఆఫీసర్ ఎ.ఒ

ఉన్నత శిఖరాలకు చేర్చాలన్నదే లక్ష్యంగా...
శ్రీ బాలాజి విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తించబడినది.)
నర్సరి నుండి 10వ తరగతి వరకు
అయ్యప్ప స్వామి గుడి దగ్గర, గుడిపాటిగడ్డ, నంద్యాల - 518501
మా ప్రత్యేకతలు:
- Teaching Aids ద్వారా విద్యాబోధన.
- వీకెండ్ కాంపిటీషన్స్, ప్లేవే మెథడ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్మార్ట్ క్లాసులు.
- ఈ విద్యా సంవత్సరం నుండి ABACUS క్లాసులు నిర్వహించబడును.
- ప్రతిరోజు స్లిప్ టెస్ట్ ను నిర్వహిస్తూ విద్యార్థులకు పరీక్షల పట్ల భయాన్ని తొలగించుట మా ధ్యేయం.
- విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు సెమినార్, వ్యాసరచన, వక్తృత్వము వంటి అంశాల యందు చక్కని శిక్షణ అందిస్తున్నాము.
- మా స్కూల్ నందు 10సం॥ లపైన అనుభవం కలిగిన నిష్ణాతులైన అధ్యాపక బృందం.
- వెనుకబడిన విద్యార్థులకు వివరణాత్మక బోధన.
- చక్కని Hand writing పై ప్రత్యేకమైన శ్రద్ధ.
- స్కూల్ వేళల అనంతరం రోజూ స్టడీ అవర్స్.
- చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు.
అడ్మిషన్లు జరుగుచున్నవి

ఉన్నత శిఖరం మీ లక్ష్యమైతే ఉత్తమ మార్గం
మా Akshara శ్రీ
శ్రేయస్సే శోభతే విద్య
GROUP OF INSTITUTIONS
అక్షరశ్రీ మోడల్ & ఐ.ఐ.టి, ఇ-టెక్నో స్కూల్, రాంజాల రోడ్, ఆదోని.
అక్షరశ్రీ జూనియర్ కళాశాల, ఎస్.కె.డి.కాలనీ, ఆదోని.
అక్షరశ్రీ రెసిడెన్షియల్ స్కూల్, నెట్టేకల్ రోడ్, ఆదోని.
అత్యుత్తమ విజయాలు సాధించిన మా విద్యార్థులకు, అందుకు కృషి చేసిన మా అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు మరియు మా శ్రేయోభిలాషులకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
ఎం.సుధాకర్ రెడ్డి కరస్పాండెంట్
School Develpopments:
Aksharasree has introduced ATAL TINKERING LAB which plays a platform for technical explosure of students
అక్షర శ్రీ రెసిడెన్షియల్ స్కూల్
NEW CAMPUS
Opp. Ajeya Anjaneya Swamy Statue, Yemmiganur Road, Nettekal X Road, ADONI - 518 302.
Kurnool Dist., A.P. Ph. : 08512-230078, Mobile : 7799021111, 7660069006

2023-24 S.S.C ఫలితాలలో మరోసారి విజయఢంకా మ్రోగించిన సాయి భారతి హై స్కూల్ విద్యార్థులు
SAI BHARATHI E.M. HIGH SCHOOL
S.K.D COLONY, 3rd ROAD, ADONI -518301. CELL : 9959757417, 8121640718
1ST N. SRIKAR H.T.No: 2421123409 585/600 SCHOOL TOPPER
2ND V. VARNITHA H.T.No: 2421125401 581/600 SCHOOL TOPPER
3RD S.B. AKSHAYA H.T.No: 2421123779 574/600 SCHOOL TOPPER
570/600, 561/600, 554/600, 544/600, 541/600, 536/600, 520/600, 507/600, 504/600
498/600, 496/600, 489/600, 475/600, 474/600, 472/600, 467/600, 466/600, 465/600
454/600, 448/600, 446/600, 425/600, 411/600, 410/600, 405/600, 398/600, 369/600, 367/600
Director : B.C. Durgesh M.Sc., M.Phil., M.Ed., Dip.Journalism
Congratulations!

amaravati International School
AMARAVATI INTERNATIONAL SCHOOL 100% Result
SSC-2022 పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన మా ఆణిముత్యాలు
శ్రీమతి ఆది లక్ష్మమ్మ గుడిసె టిడిపి మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఆదోని
విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు...
నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాము.
శ్రీ గుడిసె రామకృష్ణ కరస్పాండెంట్, అమరావతి ఇంటర్నేషనల్ స్కూల్, ఆదోని.
Admissions Open from Nursery - 10th Class
Tirumala Nagar, ADONI.
Ph: 7702405550, 7702403330

NATIONAL E.M. HIGH SCHOOL (Recognised by the Govt.Of.A.P) HIG-70, APHB COLONY, ADONI PH: 08512-231049, 295295 SSC Results 2024
NATIONAL DAY & RESIDENTIAL JUNIOR COLLEGE SKD COLONY, 4TH ROAD, BESIDE KALLU MATAM, ADONI Jr. Inter Results
GSR DAY & RESIDENTIAL HIGH SCHOOL # 2-107, SHILPA SOWBHAGYA NAGAR, SADAPURAM GRAMA PANCHAYAT, ADONI - 518302. SSC Results 2024
K Shivaraj 590, Sariya Anjum 579, Abhinay Sai 573
J Jyoshna 572, Y Sushma 570, P Sai Charan 570
P Divya MPC EM 458/470, P Haseena CEC EM 485/500
Narayana MPC EM 450/470, Mallikarjuna MPC EM 445/470
Sivakeerthana MPC EM 443/470, Rakshita MPC EM 443/470
Prince 563, Nikhil kumar 562, Y Jeevitha 559
P Sahithya 545, B Charan 538, G Madhu 537
సాధారణ విద్యార్థులతో అద్వితీయ ఫలితాలను సాధిస్తూ ముందుకు సాగుతున్న నేషనల్ హైస్కూల్, నేషనల్ జూనియర్ కాలేజ్ మరియు జి.యస్.ఆర్ విద్యాసంస్థలు.
570 above marks - 06 * 550 above marks - 18 * 500 above marks - 44 *
S VIJAY KUMAR Director Cell: 9441656849
G SATYA SREE Headmistress Cell: 9030890969
G GOPAL REDDY Secretary & Correspondent Cell: 9440592109
Congratulations to all the Successful Students, Parents and all the Staff Members for this Great Achievement.....